ఆర్‌వైవి దరఖాస్తుల ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలి

జడ్పీ సిఇవో ఎల్లయ్య

రామాయంపేట మున్సిపాలిటీ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల ప్రక్రియలో అధికారులు జాగ్రత్త పాటించాలని మెదక్ జిల్లా జడ్పీ సీఈవో ఎల్లయ్య సూచించారు. శుక్రవారం నాడు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కోసం దరఖాస్తు చేసుకుంటున్న యువకులకు అధికారులు సరైన సమాచారం ఇవ్వాలన్నారు. దరఖాస్తు ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్క దరఖాస్తును క్షణ్ణంగా పరిశీలించాలని, దరఖాస్తుదారులకు ప్రక్రియ విషయంలో అన్ని విషయాలు తెలుపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో షాజిలొద్దిన్, కార్యాలయం సిబ్బంది వెంకటేశం, సాయిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో జింక మృతి

రామాయంపేట మున్సిపాలిటీ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : అటవీ ప్రాంతం నుండి వచ్చిన ఓ జింక కుక్కల దాడిలో మృతిచెందిన సంఘటన రామాయంపేట మండలం లక్ష్మాపూర్ అటవీప్రాంతంలో చోటుచేసుకుంది. అటవీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం వేసవి తాపానికి త్రాగునీటి కోసం లక్ష్మాపూర్ అటవీ ప్రాంతం నుండి ఓ జింక రాగా తొనిగండ్ల గ్రామ శివారులో ఉన్న ఊర కుక్కలు జింకను వేటాడి దాడి చేసాయి. ఈ దాడిలో జింక మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. కాగా స్థానికుల సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న అటవీ అధికారులు మృతిచెందిన జింకను దహనం చేసినట్లు తెలిపారు.

కుక్కల దాడిలో మృతిచెందిన జింక

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి, కలెక్టర్

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

-రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

మెదక్ అర్బన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, సమపాళ్లలో మెనూ అందించి విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. తూప్రాన్ టోల్‌గేట్ దగ్గర ఉన్న తెలంగాణ రెసిడెన్షియల్ సొసైటీ బాలుర పాఠశాలలో శుక్రవారం మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, సంబంధిత ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు, విద్యార్థులతో కలిసి భోజనం చేసి మెనూ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యా సామర్థ్యాలను ప్రశ్నలు, జవాబులతో పరీక్షించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, పాఠశాలల్లో వసతులు సరిగ్గా ఉన్నాయా అంటూ సంబంధిత విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నుంచి సానుకూల సమాధానం రావడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. మంచిగా చదువుకుని వృద్ధిలోకి వచ్చి ఇటు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులు, సమాజం గర్వించే విధంగా ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, ప్రిన్సిపల్ మురళి, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

గ్రామ పాలనాధికారుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ అర్బన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: గ్రామ పాలనాధికారులుగా పని చేయడానికి ఆసక్తికలిగిన మాజీ వీఆర్‌వోలు, వీఆర్‌ఎలు దరఖాస్తులు చేసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఆసక్తి, అర్హత కలిగినవారు ఈ నెల 16వ తేదీ లోపు గూగుల్ ఫామ్‌లో దరఖాస్తుచేసుకోవాలని తెలిపారు. స్వయంగా సంతకం చేసిన కాపీని కలెక్టర్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. పని స్వభావం, నియమ నిబంధనలతోపాటు ఇతర వివరాల కోసం సీసీఎల్ఏ.తెలంగాణ, జీవోపీ.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని కలెక్టర్ సూచించారు. ఆసక్తి గల మాజీ వీఆర్‌వోలు, వీఆర్‌ఎలు నిర్ణీత గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

ఉప కులపతికి ఫార్మసీ కళాశాలకు భూ పత్రాలు

ఫార్మసీ కళాశాలకు భూ పత్రాలను ఉప కులపతికి అందచేస్తున్న ఆర్‌డిఓ

పుల్‌కల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని సుల్తాన్‌పూర్ జేఎస్టీయూ కళాశాలను శుక్రవారం వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ కిషన్ కుమార్‌రెడ్డి సందర్శించారు. కళాశాలలోని ఆయా భాగాలను పరిశీలించి సౌకర్యాలను ప్రిన్సిపాల్ నరసింహను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైయ్యే సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు, గ్రంథాలయాలపై ఆరా తీశారు. కళాశాల వసతి గృహ సముదాయాలు తరగతి గదుల నిర్వాహణ పట్ల వైస్ చాన్సిలర్ సంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్లు, కళాశాల బేషుగ్గా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్‌లతో వైస్ చాన్సిలర్ సమీక్ష సమావేవం నిర్వహించారు. అందోలు గ్రామ శివారులోని 1,142 సర్వే నంబర్‌లో 15 ఎకరాల భూమిని ఫార్మసీ కళాశాల నిర్మాణానికి భూమిని అప్పగిస్తూ ఆర్‌డిఓ పాండు దృవపత్రాలను వైస్ చాన్స్‌లర్‌కు అప్పగించారు. ఫార్మసీ కళాశాల ప్రస్తుతం జేఎన్టీయూ కళాశాలలో కొనసాగుతోంది. కార్యక్రమంలో జేఎన్టీయూ చీఫ్ ఇంజనీర్ ప్రొఫెసర్ శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ జి నరసింహ, సునీతారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాఘవేందర్‌రావు తదితరులు ఉన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ జయంతికి ఏర్పాట్లు పూర్తి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మున్సిపాలిటీ ఏప్రిల్ 4, ప్రభాతవార్త : సంగారెడ్డి పట్టణంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటన లో తెలిపారు. జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని శనివారం 5న విగ్రహ పూలమాలలు వేసి ఘనంగా జరిపేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.పుష్పాంజలి కార్యక్రమంతోపాటు, సాంస్కృతిక కార్యక్రమాలు, జీవిత విశేషాలను వివరించే ఉపన్యాసాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడిపిద్దాం

రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 4,ప్రభాతవార్త : ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను నడిపిద్దామని రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను నడపాలనే ఉద్దేశంతోనే అన్ని రకాల మౌళిక వసతులు కల్పిస్తుందన్నారు.పాఠశాలలకు సంబందించిన విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే బరిచండంతో పాటుపాధ్యాయుల బదిలీలు,ప్రమోషన్‌లుచేపట్టి వారిని తృప్తిపరిచామన్నారు.ప్రతీ ఉపాధ్యాయుడు గ్రామంలో ఉండే విద్యార్థుల తల్లితండ్రులను కలిసి వారిని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి వారిలో పోటీ తత్వాన్ని నింపాలన్నారు.రేపటి రాష్ట్ర భవిష్యత్తు విద్యార్థులేనని వారి భవిష్యత్తుకు పునాది పాఠశాలలోనే పడుతుందన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి,మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజితవెంకన్న, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, ఉన్నారు.

మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

పేదల కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయం

నర్సాపూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : పేదల కడుపు నింపడమేప్రభుత్వ ధ్యేయమని, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లోని సాయికృష్ణ గార్డెన్‌లో రెవెన్యు శాఖ ఆధ్వర్యంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరు కాగా ఎమ్మెల్యే సునీతారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అడిషనల్ కలెక్టర్ నాగేష్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి, ఆర్డిఓ మహిపాల్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రేషన్‌షాపులలోని దొడ్డు బియ్యం సరఫరా చేయడం వల్ల వినియోగదారు తినలేక పక్కదారిన పడ్డాయి అన్నారు. సన్న బియ్యం పంపిణీ చేస్తే పేదలు కడుపునిండా తినడంతోపాటు రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉంటాయన్నారు. పేదలు సన్నరకం బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతేగాక రాష్ట్ర వైద్య ఆరోగ్యంలో నూతన పాలసీని తీసుకొస్తున్నామని తెలిపారు. ప్రధాన రోడ్లలో ట్రామ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదాలు జరిగే చోట్ల ఒక అంబులెన్స్ అందుబాటులో ఉంచుతామన్నారు. రహదారులపై ప్రతి 35 నుండి 40 కిలోమీటర్ల దూరంలో ట్రామా కేంద్రానికి నెలకొల్పుతామన్నారు. రాష్ట్రం లో 7500 ట్రామా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గంలో ట్రామా కేంద్రాల ఏర్పాటుతోపాటు సిటీ స్కాన్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ప్రతి వ్యక్తి విద్యావంతుడు కావాలని దీంతోనే సంస్కారవంతుడు అవుతాడని చెప్పారు. అలాగే మహిళ సాధికారతే ధ్యేయంగా బాలిక విద్యను ప్రోత్సహిస్తూ ప్రతిఆడబిడ్డ ఉన్నత చదువులు చదువుకొని స్వతహాగా బ్రతికే విధంగా బాలికలను తీర్చిదిద్దాలన్నారు.

అనంతరం ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ ఎన్నో నెలలుగా ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీతో ఊరట కలిగిందన్నారు. నర్సా పూర్ నియోజకవర్గంలోని ఆసుపత్రులతో మెరుగైన వైద్యసేవలు అందించాలని పలు సమస్యలను మంత్రి దామోదర్ రాజనర్సింహాకు ఎమ్మెల్యే సునీతా రెడ్డి వివరించారు.

వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ తదితరులు

సన్నబియ్యం పంపిణీ పకడ్బందీగా పర్యవేక్షించాలి

సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 4,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత సన్నబియ్యం పంపిణీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారితో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతీ పేద కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందన్నారు. సంవత్సరానికి సుమారు రూ.13 వేల కోట్ల భారం ఉన్నా ఆహార భద్రత కోసం ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని వెల్లడించారు. రాష్ట్రంలో 8084 మంది పేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి జరుగుతోందని పేర్కొన్నారు. బియ్యం పంపిణీ సజావుగా సాగేందుకు జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. రేషన్ దుకాణాల్లో నిల్వలు సమయానికి చేరేలా, డీలర్లు కార్డుదారుల సంఖ్య మేరకు సరిపడా నిల్వలు ఉంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పంపిణీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, ఎక్కడైనా అవినీతి, అక్రమాలు జరిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ నెల 6న శ్రీరామ నవమి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి భద్రాచలంలో దళిత, గిరిజనకుటుంబాలతో కలిసి భోజనం చేయనున్నారని తెలిపారు. దీనిని పురస్కరించుకుని జిల్లాలలో ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు పేదల ఇళ్లలో వారితో కలిసి భోజనం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జిల్లాలో సన్నబియ్యం పంపిణీ సజావుగా కొనసాగుతోందన్నారు.

నాణ్యమైన బియ్యం ఉచి తంగా అందించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.ఇంకా సన్న బియ్యం అందని వారికి కూడా ప్రత్యేక ప్రణాళికలతో త్వరితగతిన పంపిణీచేయడం జరుగుతుందని తెలి పారు. సజావుగా పంపిణి జరిగేలా రేషన్ డీలర్లకు ముందస్తు సూచనలు జారీచేయడం జరిగిందన్నారు. ఆహార భద్రతా కార్డు వున్నవారందరికి బియ్యం చేరేలా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్, సిఎస్ శాంతికుమారి

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 4,ప్రభాతవార్త : హైదారాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సిఎస్ శాంతికుమారితో కలిసి శుక్రవారం సన్న బియ్యం సరఫరాపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కల్టెర్ మిక్కిలినేని మను చౌదరి. జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్‌హామీద్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తనూజ, డిఎం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణాపై కలెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లా స్థాయిలో సైతం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్టు ఇతర ఉన్నతాధికారులు పేదల తో కలిసి ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్న బియ్యంతో భోజనం చేయాలని మంత్రి సూచించారు.

పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి : జిల్లా అదనపు కలెక్టర్

సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో జరిగే ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియ్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబందిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు.ఈనెల20వ తేది నుండి 26 వరకు జరిగే ఈ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖలకు విధులను కేటియించారు.అలాగే పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొకుండా చూడాలని అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు.అన్ని శాఖల వారు సమన్వయంతో పని చేసి విజయవంతంగా ముగిసేలా చూడాలని తెలిపారు.సమావేశంలో జిల్లా విధ్యాశాఖధికారి శ్రీనివాస్‌రెడ్డి,డిఆర్‌ఓ నాగరాజమ్మ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

పాలనలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఫెయిల్

మూగ జీవాలు కూడా ముఖ్యమంత్రిని క్షమించవు.. మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన ఫెయిల్ అయిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఈనెల 27న వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభపై ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయిందని, చివరికి మూగ జీవాలు కూడా ప్రభుత్వాన్ని క్షమించే పరిస్థితి కనబడడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హైడ్రా పేరుతో పేదల జీవితాలను నాషనం చేసిందని, భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాలను ఇబ్బందులు పెడుతున్నారన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అవ లంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని ఇక ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. వరంగల్‌లో నిర్వహించబోయే బిఆర్ఎస్ బహిరంగ సభకు సిద్దిపేట నుండి 20వేలకు పైగా జనసమీకరణ ఉండాలని,వెయ్యి మంది యువత, విద్యార్థులతో వరంగల్ వరకు పాదయాత్రతో పాటు 100 ట్రాక్టర్ల ర్యాలీ నిర్వ హించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న హరీష్‌రావు

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి...

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. శుక్రవారం ఇటీవల జరిగిన కెసిఆర్ వాలీబాల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు క్యాంపు కార్యాలయంలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మద్య యువత చెడు వ్యసనాలకు లోనవుతున్నారని, వాటికి దూరంగా ఉండడంతో పాటు ఆన్‌లైన్ బెట్టింగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఆన్‌లైన్ బెట్టింగులను నిషేదించారని ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే ఎంతో మంది యువత, ఉద్యోగులు బెట్టింగ్ యాప్స్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బెట్టింగ్ యాప్స్‌పై కఠినంగా వ్యవహరించాల్సిన బాద్యత ఉందని గుర్తు చేశారు.విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు అంతే ముఖ్యమన్నారు.గెలుపొందినవిద్యార్థులను అభినందించిన మంత్రి ఓడిన క్రీడాకారులు కృంగిసోవద్దని ఓటమి విజయానికి నాందని అన్నారు.

యాంటీ డ్రగ్‌సోల్జర్‌గా విద్యార్థి నమోదుకార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ

యాంటీ డ్రగ్ సోల్జర్‌గా విద్యార్థి నమోదు కార్యక్రమం ప్రారంభించిన ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి

మెదక్ అర్బన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం యాంటీ డ్రగ్ సోల్జర్‌గా విద్యార్థి నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డా.హుస్సేన్ తెలిపారు. కళాశాల మాదక ద్రవ్య నిరోధక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ ఉదయకుమార్‌రెడ్డి హాజరై విద్యార్థులకు యాంటీ డ్రగ్ సోల్జర్‌గా నమోదును ప్రారంభించారు. ఈ నమోదు వల్ల విద్యార్థులకు మాదక ద్రవ్యాల పట్ల అవగాహన ఉండాలని, అది జీవితాన్ని విచ్ఛిన్నం చేస్తుందని తెలుసుకోవాలన్నారు. తెలుసుకోవడమే కాకుండా మిత్రులకు, సన్నిహితులకు అవగాహన కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదక ద్రవ్య నిరోధక కమిటీ సమన్వయకర్త డా. కె. రమణ కుమార్, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురండి

సిజెఆర్ఎఫ్ చైర్‌పర్సన్ నాగేశ్వరరావు

ఫిర్యాదులను స్వీకరిస్తున్న సీజేఆర్ఎఫ్ చైర్‌పర్సన్ నాగేశ్వరరావు

మెదక్ అర్బన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: విద్యుత్ పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తామని, సమస్యలు ఏవైనా అధికారుల దృష్టికి తీసుకురావాలని విద్యుత్ వినియోగదారులను సీజేఆర్ఎఫ్ చైర్‌పర్సన్ నాగేశ్వరరావు కోరారు. శుక్రవారం మెదక్‌లోని విద్యుత్ ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినియోగదారుల పరిష్కార వేదికలో సీజేఆర్ఎఫ్ చైర్మన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు కరెంటు సమస్యల గురించి అధికారులకు తెలుపాలని, విద్యుత్ సరఫరాలో వచ్చే అంతరాయాలను గమనించాలని, విద్యుత్ హెచ్చు తగ్గులు, మీటర్ సమస్యలు, బిల్లుల లోపాలను, కొత్త సర్వీసులు ఇచ్చుటకు నిరాకరణలేక జాప్యము, యాజమాన్య బదిలీ సర్వీసులో మార్పులు, విద్యుత్ సరఫరా పునరుద్ధీకరణ, విద్యుత్ సరఫరాకు నిరంతర సమస్యల కొరకు పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే డివిజన్‌వారిగా అధికారులకు తెలియజేయాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను 40 రోజుల లోపు పరిష్కారం చేస్తామని తెలిపారు. మొత్తం 105 దరఖాస్తులు స్వకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వినియోగదారులు రావడంతో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండిపెండెంట్ కమిటీ మెంబర్ వెంకట్, ఎస్ఈ శంకర్, డీఈ టెక్నికల్ శ్రీనివాస్, మెదక్ డీఈ చాంద్ బాషా, తూప్రాన్ డీఈ గరుత్మంత రాజు, పట్టణ ఏఈ నవీన్, 21 మండలాల ఏఈలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మొత్తం 105 దరఖాస్తులు స్వకరించారు.

బోర్‌పట్ల చెరువులో ఇద్దరు వ్యక్తులు గల్లంతు

హత్నూర ఏప్రిల్ 4, ప్రభాతవార్త : హత్నూర మండలం బోరుపట్ల గ్రామ పరిధిలోని భీముని చెరువులో శుక్రవారం ఇద్దరు వ్యక్తులు గల్లంతు అయ్యారని హత్నూర ఎస్ఐ సుభాష్ తెలిపారు హత్నూర మండలం బోరుపట్ల గ్రామంలో జరిగిన జాతర ఉత్సవాలలో పాల్గొనేందుకు బంధువుల వద్దకు వచ్చిన కొండాపూర్ మండలం వీరభద్ర పల్లి గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్(40), స్థానిక భీముని చెరువులో కి దిగి, ఊపిరాడకుండా కొట్టుమిట్టాడుతుండడంతో, అతనిని రక్షించేందుకు బోర్పట్ల గ్రామానికి చెందిన నవీన్ (24)చెరువులోకి వెళ్లాడని ఇద్దరూ చెరువులోనే గల్లంతు అయ్యారని ఎస్సై సుభాష్ తెలిపారు. వీరిని వెలికి తీసేందుకు నర్సాపూర్ ఫైర్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారని అన్నారు.

ఫోటో 7 ః మృతిచెందిన రహమాన్

రోడ్డుపై ఆరబోసిన ధాన్యం కుప్పను ఢీకొని వ్యక్తి మృతి

నిజాంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : రోడ్డుపై ఆరబోసిన ధాన్యం కుప్పని ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన నిజాంపేట మండల నార్లపూర్ గ్రామ శివారులో గురువారం ఆర్ధరాత్రి జరిగింది. ఈ మేరకు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నార్లాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ రహమాన్ బైక్‌పై వెళుతున్న క్రమంలో రోడ్డుపై ఉన్న వడ్ల కుప్ప పై బైకు ఎక్కియడంతో బైక్‌పై నుండి కింద పడి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గమధ్యలోనే మరణించినట్లు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు.

అక్రమ నిర్మాణాలపై చ

సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

పేదల కడుపు నిండా భోజనం పెట్టడమే
ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణ్‌ఖేడ్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: పేదలకు కడుపునిండా భోజనం పెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అన్నారు. శుక్రవారం నిజాంపేట్‌లో సన్న బియ్యం పంపిణీ కార్యక్ర మాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశల వారీగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, సన్న బియ్యం పంపిణీ తోనే అది రుజువు అయిందన్నారు. ముందుగా రేషన్ షాపులో రిబ్బన్ కటింగ్ చేసి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. నిజాంపేట్‌లో మైనార్టీ స్మశానవాటిక దగ్గర హైమ్యాక్ లైట్‌ను ప్రారంభించారు. ఎండా కాలం వస్తున్న సందర్భంగా నీటి సమస్య రావొద్దని ముందుగానే అధికారు లతో సమావేశం నిర్వహించి సమస్యను అప్పటికప్పుడు పరిష్కారమయ్యే విధంగా కృషి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో అశోక్‌చక్రవర్తి ఆర్‌డీవో, తహశీల్దార్ రమేష్ చౌహాన్, శంకర్ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, లింగారెడ్డి మాజీ ఎంపీటీసీ, రాధా కిషన్ సేట్, రఘుపతి రెడ్డి మాజీ సర్పంచి, వెంకటేశం, గౌలి రాములు నసేట్, శంకర్, శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు, నారాయణ రెడ్డి, పండుగ కిష్టయ్య, హరీష్, హమీద్ ఖాన్, ఇస్మాయిల్, వహాబ్, నహీం, రహమద్, రవి పిఎసిఎస్ వైస్ చైర్మన్, షాదుల్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

దేవులపల్లిలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే

సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

హత్నూర, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : హత్నూర మండలం దేవులపల్లి గ్రామంలోని రేషన్‌షాపులో శుక్రవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వాకిటి సునీతలక్ష్మారెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పర్విన్‌షేక్, బిఆర్ఎస్ నాయకులు చంద్రగౌడ్, రామచంద్రారెడ్డి చెన్నా నర్సింలు, సుధాకర్, డీలర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు. అలాగే హత్నూర మండలం చీక్‌మద్దూర్ గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు కార్యక్రమంలో నిర్వాహలతోపాటు గ్రామస్తులు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవెంకటేశ్వర స్వామివారికి శంఖు, చక్రాల విరాళం

వెంకటేశ్వర దేవాలయమునకు శంఖు, చక్రాలు బహూకరిస్తున్న దృశ్యం

రామాయంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : రామాయంపేట పట్టణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర దేవాలయానికి శంఖు, చక్రాలను బహూకరించారు. శ్రీ పద్మావతి గోదా సమేత వేంకటేశ్వర దేవాలయమునకు శ్రీమాన్ కూర్మాచలం సత్యనారాయణ చారి కుటుంబ సభ్యులు (శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవాలయం అర్చకులు) స్వామి వారికి శంఖు, చక్రాలను బహూకరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు తోట లక్ష్మీపతి, సభ్యుడు కొవ్వూరి లక్ష్మణ్, ఆలయ ప్రధాన పూజారి నల్లందిగల్ వెంకటరమణ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

పండగలు ప్రశాంతంగా జరుపుకోవాలి : డిఎస్‌పి

నడాశివపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: రానున్న శ్రీరామనవమి, హను మాన్‌జయంతి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో ఘనం గా జరుపుకోవాలని డిఎస్‌పి సత్తయ్యగౌడ్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని పోలీసు ఠాణా ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో పట్టణ సిఐ మహేష్‌గౌడ్‌తో కలిసి మాట్లాడుతూ సోదర భావంతో పండగలు జరుపుకుని ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలన్నారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పంపిణీలో ప్రొటోకాల్ పాటించాలి

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

వెల్దుర్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: మండల బీజేపీ అధ్యక్షులు పడిగే దాసు ఆధ్వర్యంలో శుక్రవారం రేషన్ బియ్యం పంపిణీలో ప్రోటోకాల్ పాటించని కాంగ్రెస్ పార్టీ నాయకులపై తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఏ. శ్రీనివాస్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు పడిగే దాసు, వెల్దుర్తి మాజీ ఉప సర్పంచి వెంకటేశం, కుక్కునూరు మాజీ ఎంపిటిసి శివరాముల, మండల జనరల్ సెక్రెటరీ మల్లేష్, మండల ఉపాధ్యక్షులు బాలకృష్ణ, మండల నాయకులు నాగరాజు, విక్రమ్ సింగ్, యాదగిరి, గణేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా ముక్తాబాయి

వెల్దుర్తి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: మండల కేంద్రానికికి చెందిన కొత్త ముక్తాబాయి కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. శుక్ర వారం కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన ముక్తాబాయిని రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు చైతన్య, జిల్లా అధ్యక్షురాలు భవానీలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముక్తాబాయి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై విశ్వాసంతో తనకు జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు పెట్టడం ఎంతో అదృష్టం అన్నారు. పార్టీకి ఎల్లవేళలా సేవ చేస్తూ నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా నియామక పత్రం అందుకుంటున్న ముక్తాబాయి

అన్ని వర్గాలకు సమన్యాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం

మెదక్ ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్‌రావు

ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నిజాంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : తమ ప్రభుత్వం చేతల ప్రభుత్వం కాదని, చేతితో అన్ని వర్గాలకు సమ న్యాయం అందించే ప్రభుత్వమని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. శుక్రవారం నాడు నిజాంపేట మండల కేంద్రంలో జై బాపు...జై భీమ్...జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ చేపట్టిన అనంతరం రేషన్ షాపులో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించి లబ్దిదారులకు సన్నబియ్యాన్ని అందజేశారు. అనంతరం మండల కేంద్రంలో నూత నంగా నిర్మించబడ్డ పల్లె దవఖానను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను మెదక్ ఎమ్మెల్యేగా గెలిచి 15 నెలల వ్యవధిలోనే జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి సేవా సంక్షేమ కార్యక్రమాలు చేసుకొని ముందుకు వెళుతున్నామని, గత ప్రభుత్వం పదేళ్లు పాలించిన పేదవారికి ఇచ్చే బియ్యంలో పురుగులు పట్టిన బియ్యాన్ని అందిచార న్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ఈనెల 1వ తేదీన రాష్ట్ర ప్రజలకు సన్నబియ్యాన్ని అందించాలనే సంకల్పంతో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించామని, ఇంట్లో ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అంది స్తామని, కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు ఇంటి గ్రేటెడ్ స్కూలు, రైతులకు 22 వేల కోట్లతో రుణ మాఫీ, 7 వేల కోట్లతో రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు, 500 కు గ్యాస్ సిలిండర్, ప్రతి ఇంటికి ఉచితంగా కరెంటు అందిచామన్నారు. రానున్న రోజుల్లో మెదక్ నియోజవకర్గాన్ని మరింత అభివృద్ధి బాటలో పయనించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అం దించారు. ఈకార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమా దేవి, ఇంచార్జి తహసీల్దార్ రమ్యశ్రీ, ఎంపీడీవో రాజి రెడ్డి, డాక్టర్ హరిప్రియ, మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ద రాములు, పంజా మహేందర్, మాజీ సర్పంచ్ అమర సేనారెడ్డి, సనీరుద్దీన్, సత్యనారాయణరెడ్డి, కొమ్మాట సత్యనారాయణ, వెంకటేష్‌గౌడ్, పెద్దపైడి రాజిరెడ్డి, మసూద్, రాజేందర్‌గౌడ్, ముత్యాల మధుసూదన్ రెడ్డి, మోహన్‌రెడ్డి, సామల మహేష్, లక్ష్మాగౌడ్, కాకి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

బహుజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

-గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

జగదేవ్‌పూర్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త): కాంగ్రెస్ ప్రభుత్వం బహుజనులకు అనేక సంక్షేమ పథకాలను అందించేందుకు పెద్దపీట వేస్తుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సా రెడ్డి అన్నారు. అన్నారు. శుక్ర వారం జగదేవ్‌పూర్ మండల పరిధిలోని మాందాపూర్, పలుగుగడ్డ, మునిగడప గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాల్లో అంబేద్కర్, మహాత్మగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ప్రతిజ్ఞ నిర్వహించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎస్సీ వర్గీకరణ, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్‌లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు కేటాయించి దళితులను ఆదుకుంటుం దని, వందలాది ప్రైవేట్ యూనివర్సిటీలు గత ప్రభుత్వంలో తీసుకువచ్చి పేదలను చదువుకు దూరం చేసిందని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను తీసుకువచ్చి ఎస్సీ,ఎస్టీ,బిసిలకు ఉచితంగా విద్యను అందించే సదుద్దేశ్యంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, జగదేవ్‌పూర్ మండల పార్టీ అధ్యక్షుడు కె.రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, ఆయా గ్రామాల మాజీ ఎంపిటిసిలు మహేందర్‌రెడ్డి, కె. మహేష్, మాజీ సర్పంచ్‌లు మొగిలి లక్ష్మి చంద్రశేఖర్‌రెడ్డి, గర్నెపల్లి రజిత రమేష్, కాంగ్రెస్ నాయకులు మునీర్, నర్సింహారెడ్డి, వెంకటస్వామి, ఎల్లేశ్, పద్మారావు, దయాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబసభ్యులకు పరామర్శ

జగదేవ్‌పూర్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త): మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన గోదల భాస్కర్‌రెడ్డి మాతృమూర్తి సరోజన ఇటీవల మరణిం చడంతో విషయం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్ ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డిలు మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు. వారివెంట గ్రామ పెద్దలు ఆరుట్ల యాదవరెడ్డి, దయాకర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచ్ జూపల్లి భాస్కర్, జూపల్లి మధు, మల్లేశం, మంత్రి సత్య నారాయణ, జూపల్లి బంగారి, రాంచంద్రం, కుమ్మరి మల్లేశం, కదుర్ల రాజు, స్వామి, దేవేందర్, ప్రవీణ్‌యాదవ్, నర్సింలు, ముక్కెర నాగరాజు ఉన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

పటాన్‌చెరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: నిరుపేదలకు కార్పోరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలకు చెందిన 91 మంది లబ్ధిదారులకు మంజూరైన 41 లక్షల 21 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు నర్సింలు, సంజీవ్ రెడ్డి, జగన్, అరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంగా సాగితేనే గుర్తింపు : నీలం ముదిరాజ్

పటాన్‌చెరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మనమంతా కలిసికట్టుగా ఐకమత్యం తో ముందుకు సాగితేనే గుర్తింపు సాధ్యమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధుముదిరాజ్ అన్నారు. శుక్రవారం రాజన్న సిరి సిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్స్ లో ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనం తరం ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాజకీయ చైతన్యం అలవర్చుకోవాలన్నారు. రాజకీయ చైతన్యంతోనే జాతి మను గడ సాధ్యమని వివరించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభు త్వం ముదిరాజ్‌ల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కుల గణనతో ముదిరాజులకు మంచి రోజులు రానున్నాయని జోస్యం చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ ప్రాతినిధ్యం పెరుగు తుందని స్పష్టం చేశారు. ముదిరాజుల సుదీర్ఘ డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చే విషయంతో పాటు మత్స్యకార సంఘాలకు వడ్డీ లేని ఋణాలు, చేపల మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు మరికొన్ని అంశాలను ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. దశలవారీగా మన హక్కులను సాధించుకుందామని అన్నారు. సబ్బండ వర్గాలు, ముదిరాజ్ జాతి అభివృద్ధికి శక్తివంచనా లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే పెద్దలందరం కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యల పరిష్కార సాధనకు కృషి చేద్దామన్నారు. తనమీద ప్రేమతో నన్ను ఈ బృహత్తర ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించిన నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్ల రాంగోపాల్, రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జగన్మోహన్, మాజీ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ పిట్టల రవీందర్, డీఎల్ పాండు, చేన్నవేని రాములు, సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చొక్కాల రాములు, చొప్పరి రామచంద్రం, రెడ్డబోయిన గోపి, తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవాడ అభివృద్ధికి సహకారం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: పటాన్‌చెరు పారిశ్రామికవాడ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు ఐలా నూతన కార్యవర్గం కమిటీ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే జిఎంఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలో పరిశ్రమల యజమాన్యాలకు ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. పారిశ్రామిక వాడల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని తెలిపారు. నూతన పరిశ్రమల ఏర్పాటుకు యాజమాన్యాలు మరింత ముందుకు రావాలని కోరారు. స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఐలా చైర్మన్ సుధీర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుటుంబ రావు, జగన్, సురేందర్ రెడ్డి, మురళి, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, శ్రీనివాస్, తిరుమల రావు, శంకర్, శ్రీశైలం, పాల్గొన్నారు.

రెండవ రోజు కొనసాగిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

నంగునూర్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త): కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంపై కుట్రలు చేస్తుందని, ఈ కుట్రలను తిప్పికొట్టే బాధ్యత మనందరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం ఏఐసిసి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూర్ మండలం నర్మెట గ్రామంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల, రాజ్యాంగం రచించిన అంబేద్కర్ పట్ల, జాతిపిత మహాత్మగాంధీ పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న తీరును ఖండించారు. కాంగ్రెస్ ఐడియాలజీ, అంబేద్కర్, గాంధీ ఐడియాలజీ ఒక్కటేనని, బిజెపి కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని సవరించాలని చూస్తుందని, దీనిని వ్యతిరేకించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, నంగునూర్ మండల అధ్యక్షుడు తప్పట శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, ఎల్లంయాదవ్, రాజ బహుదూర్‌రెడ్డి, డిసిసి మహిళా అధ్యక్షులు లక్ష్మి, బ్లాక్ అధ్యక్షులు సత్తయ్య, యాదగిరి, రమేష్, రాజేశ్వర్, రాజిరెడ్డి, తిరుపతి, రాములు, రాజుయాదవ్, కరుణాకర్‌రెడ్డి, కనకయ్య, వెంకటేష్, నర్సింలు, బాలయ్య, లింగం, నర్సింలు, గట్టు కిరణ్, శేఖర్‌రెడ్డి, రమేష్, జైపాల్‌రెడ్డి, అశోక్, మల్లేశం, శశిధర్‌రెడ్డి, కృష్ణ, రాజు, కరుణాకర్, మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంగ్టి జ్ఞాన్ వికాస్ పాఠశాలలోఘనంగా వార్షికోత్సవం

కంగ్టి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జ్ఞాన్ వికాస్ పాఠశాల లో శుక్రవారం సాయంత్రం పాఠశాల వార్షికోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారులు ప్రదర్శించిన ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. వార్షికత్సోవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐ చంద్రశేకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అందుకోవాలని, అందుకు ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిద్దేశ్వర ఆలయ కమిటి చైర్మన్ దారంఎ వెంకన్న, ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యుల, మాజీ ఎంపిపి, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎసిబికి చిక్కిన నీటిపారుదల శాఖ ఏఈ

ఎన్‌ఓసికి రూ.లక్ష తీసుకున్న అధికారి

వివరాలు తెలిపిన సిటీ రేంజ్ 2 ఏసీబీ డీఎస్పీ శ్రీధర్

పటాన్‌చెరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: లంచానికి అలవాటు పడిన ఇరిగేషన్ ఏఈని ఏసీబీ అధికారులు పక్కా ప్లాన్ వేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఎన్‌టీసీకి లక్షల్లో డిమాండ్ చేయడంతో చేసేదేమి లేక బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఏఈని పట్టించాడు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నీటిపారుదల శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో గుమ్మడిదల ఏఈగా విధులు నిర్వర్తిస్తున్న రవి కిషోర్ ఇటీవల గుమ్మడిదల గ్రామానికి చెందిన ఓ ల్యాండ్ కు ఎన్‌టీసీ కోసం లక్ష రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఈ సందర్భంగా సిటీ రేంజ్ 2 ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ విలేకరులతో మాట్లాడుతూ.. గుమ్మడిదలకు చెందిన వ్యక్తి స్థలంలో ప్రహరీ గోడ నిర్మించగా నీటిపారుదల శాఖ ఏఈ రవి కిషోర్ అక్కడకు వెళ్లి నాలా ఉందని, నాలాకు సంబంధించి ఇరిగేషన్ నుంచి ఎన్‌టీసీ తీసుకోవాలని, లేదంటే కూల్చివేతలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్‌టీసీ మంజూరు కోసం పది లక్షలు డిమాండ్ చేయగా 7 లక్షలకు సెటిల్ అయింది. ఆ డబ్బుల కోసం ఏఈ తీవ్ర ఇబ్బందులు పెట్టడంతో బాధితుడు గత నెల 28న ఏసీబీ అధికారులను కలిసి ఫిర్యాదు చేశాడన్నారు. శుక్రవారం ఏఈ రవి కిషోర్ కు లక్ష రూపాయల డబ్బులిచ్చేలా ప్లాన్ చేయగా ఏఈ కారు డ్యాష్ బోర్డులో పెట్టమని చెప్పి వస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామన్నారు. పటాన్ చెరు నీటిపారుదల శాఖ డీఈ రామస్వామి అప్పుడే వెళ్లిపోవడంతో తిరిగి రప్పించామన్నారు. ఎవరెవరి ప్రమేయం ఉందని, తదితర అంశాలపై పూర్తి స్థాయి విచారణ చేపడుతున్నామన్నారు. ఏఈ రవి కిషోర్ ను పూర్తిస్థాయిలో విచారించిన తర్వాత ఏసీబీ కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలిస్తామని ఏసీబీ డీఎస్పీ పేర్కొన్నారు.

'బివిఆర్ఐటి'ని సందర్శించిన కెనడా విశ్వవిద్యాలయం ప్రతినిధులు

నర్సాపూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : బివిరాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ) ఇంజనీరింగ్ కళాశాలను కెనడాలోని విండ్సర్ విశ్వవిద్యాలయం ప్రతినిధులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యా సహకారాన్ని బలోపేతం చేయడం పరిజ్ఞానం పంచుకోవడంపై విండ్సర్ విశ్వవిద్యాలయ అసోసియేట్ వైస్‌ప్రెసిడెంట్, స్ట్రాటజిక్ ఎన్‌రోల్‌మెంట్ సీనియర్ ఇంటర్నేషనల్ ఆఫీసర్ డా. క్రి డా. క్రిస్ బుష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత 20 ఏళ్లుగా దక్షిణ భారత విద్యార్థులు విండ్సర్ విశ్వవిద్యాలయంలో ఉన్నారని, కెనడా యొక్క భద్రత, అలాగే ఒంటారియో రాష్ట్ర వాతావరణం అనుకూలంగా ఉండటం వల్ల, అంతర్జాతీయ విద్యార్థులకు ఇది ఒక అద్భుతమైన గమ్యస్థానం పేర్కొన్నారు. విద్య నేర్చుకునేందుకు మంచి విశ్వవిద్యాలయమని చెప్పారు. ప్రత్యేకంగా కెనడాలోని షాపింగ్ మాల్స్ లో ప్రభావం పై ఆయన ఆసక్తికరమైన ఉదాహరణలు అందించారు. కెనడా దేశానికి చెందిన ప్రొఫెసర్స్ డాక్టర్ బిల్ వాన్ హేస్ట్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల గురించి వివరణాత్మకంగా వివరించడంతో పాటు,

బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించిన కెనడా విండ్సర్ విశ్వవిద్యాలయం ప్రతినిధులు

విద్యార్థుల జీవనశైలిని ప్రతిబింబించే వీడియోను ప్రదర్శించారు. అలాగే, విభిన్న కోర్సులు, వాటి ముఖ్యాంశాలు, మరియు విద్యార్థులకు ఆర్థికంగా సహాయపడే కోఆప్ ప్రోగ్రామ్ల ప్రాధాన్యతను తెలియజేశారు. అనంతరం విష్ణు విద్య సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ మాట్లాడుతూ ఈ సందర్శన, తో బీవీఆర్ఐటి నర్సాపూర్ విండ్సర్ విశ్వవిద్యాలయం మధ్య విద్యా అనుబంధాలను మరింత బలోపేతం చేసి, విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్య ,ఉద్యోగ అవకాశాల మార్గాలను విస్తరించే అవకాశం కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తుందని అందుకు ఇదే నిదర్శనమని పే

కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత

ములుగు, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త): ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలో ఆదివారం జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్‌లకు కెబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ నవమి ఉత్సవాలకు హాజరు కావాలని కోరారు. ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వెంకటేష్‌గౌడ్, తారక సురేష్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కో-ఆపరేటీవ్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌వైవి పథకానికి దరఖాస్తుల స్వీకరణ : ఎంపిడివో



దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపిడివో అశోక్‌కుమార్

మర్కుక్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త): నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ యువ వికాస పథకం ఎంతో ఉపయోగపడుతుందని మర్కుక్ ఎంపిడివో అశోక్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల స్వీకరణ ఈనెల 14 వరకు ఉంటుందని, అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులు మీసేవలో దరఖాస్తు చేసుకొని మండల ఎంపిడివో కార్యాలయంలోని ప్రజా పాలన సేవాకేంద్రంలో దరఖాస్తు పత్రాలను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శాంతి, దరఖాస్తుదారులు ఉన్నారు.

పాల ధరను తగ్గిస్తే ధర్నా చేస్తాం

మాట్లాడుతున్న పాడి రైతులు

ములుగు, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త): విజయ డెయిరీ వారు పాల ధరను తగ్గించాలని చూస్తే ధర్నా చేస్తామని పాడి రైతులు, పాల సేకరణదారులు హెచ్చరించారు. శుక్రవారం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు ధరలు పెరుగుతున్నాయి పాల రేటు పెంచాలి తప్ప తగ్గిస్తే సహించేదిలేదన్నారు. గత ప్రభుత్వంలో పాలకు రేటు పెంచారని, ప్రస్తుత ప్రభుత్వం రేటు తగ్గించడం సరికాదన్నారు. పాలు పోసిన రైతులకు సమయానికి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతులతో కలిసి రాజీవ్ రహదారిపై ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

అధికారుల సమన్వయంతోనే బ్రహ్మోత్సవాలు విజయవంతం

బెజ్జంకి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : అన్ని శాఖల అధికారుల సమన్వయంతోనే శ్రీలక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయగలుగుతామని మండల ప్రత్యేక అధికారి ఎంపిడివో కడవేర్గు ప్రవీణ్, తహశీల్దారు ఉట్కూరి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శ్రీలక్ష్మీనరసింహా స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని టిటిడి కళ్యాణ మండపంలో ఆయా శాఖల అధికారులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 4నుండి 20వరకు జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవాలకు భక్తులు భారి ఎత్తున తరలివస్తారని అందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ శంకర్‌రావు, కార్యనిర్వహణ అధికారి పి.విశ్వనాథశర్మ, మండల వైద్యాధి కారి మాదురి, అనిత, మంజూల, ఆలయకమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి రూ 50వేల జరిమాన

జరిమానా రశీదు అందిస్తున్న ఎక్సైజ్ అధికారుల దృశ్యం

హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : హుస్నాబాద్ ఎక్సైజ్ పరిధిలోని అక్కన్నపేట మండలం గండిపల్లి గ్రామానికి చెందిన బానోతు బూలి, బానోతు ఈర్యలు గతంలో గుడుంబా అమ్ముతూ పట్టుబడగా అక్కన్నపేట తహసీల్దార్ ఎదుట హాజరుపరచగా తహసీల్దార్ వారిని బైడోవర్ చేయగా మళ్లీ ఇలాంటి తప్పు చేయను అని హామీ ఇచ్చి వెళ్లి తిరిగి గుడుంబా తయారు చేస్తూ పట్టుపడడంతో బైండోవర్ ఉల్లంగించిన ఇద్దరిని తిరిగి శుక్రవారం తహసీల్దార్ అనంతరెడ్డి ఎదుట హాజరుపరచగా వారికి రూ 50వేల జరిమానా విధించినట్లు హుస్నాబాద్ ఎక్సైజ్ సిఐ పవన్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఎక్సైజ్ పరిధిలో ఎవరు గుడుండా విక్రయించినా తయారు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే తెలిసిన వారు వెంటనే ఎక్సైజ్ అధికారులకు తెలపాలన్నారు. తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు

గజ్వేల్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త): వడగళ్ల వానతో దెబ్బతిన్న మొక్కజొన్న, వరి పంటలను శుక్రవారం ఏడిఏ బాబునాయక్, ఏఓ నాగరాజులు పరిశీలించారు. గజ్వేల్ మండలంలోని ధర్మారెడ్డిపల్లి, సంగుపల్లి, కోమటిబండ, జాలిగామ, గజ్వేల్ తదితర గ్రామాల శివారుల్లో పంటలను పరిశీలించడం జరిగింది. సుమారు మొక్కజొన్న 54 ఎకరాలలు, వరి 126 ఎకరాల్లో గురువారం కురిసిన వర్షానికి దెబ్బతిన్నాయని గుర్తించడం జరిగిందన్నారు. ఇట్టి సమాచారాన్ని పై అధికారులకు నివేదిక పంపించడం జరుగుతుందన్నారు. వారి వెంట ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏడిఏ బాబునాయక్

రిజర్వేషన్లను ఎత్తివేతకు కేంద్రం కుట్ర

కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

కాశిరెడ్డిపల్లిలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నేతలు

మర్కుక్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త): కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లను ఎత్తివేయడానికి చేస్తున్న కుట్రలను ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కర్కపట్ల, దామరకుంట, కాశిరెడ్డిపల్లి గ్రామాల్లో అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే దళిత బహుజనులకు మేలు చేకూరుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం దళిత బహుజనులను మోసం చేసేందుకు రిజర్వేషన్లు ఎత్తివేయడానికి కుట్రచేస్తుందని విమర్శించారు. గ్రామ గ్రామాన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంతో ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ముందుండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సున్నితమైన ఎసి వర్గీకరణ, బిసిలకు 42 శాతం, ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని గుర్తుచేశారు.

ప్రజా సంక్షేమమే రేవంత్ సర్కార్ లక్ష్యం...

మర్కుక్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త): ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, తూంకుంట నర్సారెడ్డి అన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల పరిధిలోని కాశిరెడ్డిపల్లి, దామరకుంట, కర్కపట్ల గ్రామాల్లో గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ పేదలు కడుపునిండా అన్నం తినాలన్న ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తండా కనకయ్యగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశంగౌడ్, మండల నాయకులు నారాయణరెడ్డి, తిరుమల్‌రెడ్డి, సుగుణాకర్‌రెడ్డి, రుక్మారెడ్డి, జైపాల్‌రెడ్డి, మొండి బిక్షపతి, ఉప్పరి నర్సింలు, గుర్రం నర్సింలు, ర్యాకం యాదగిరి, దామరకుంట గ్రామ అధ్యక్షుడు పత్తి నర్సింలు, కర్కపట్ల అధ్యక్షుడు నారాయణరెడ్డి, కాశిరెడ్డిపల్లి అధ్యక్షుడు సింగం వెంకటేష్, మండల యూత్ అధ్యక్షుడు శ్యాంప్రసాద్‌గౌడ్, ఆనంద్, అప్పల శ్రీకాంత్, వనం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు పూల మొక్కను అందజేస్తున్న ఆర్టీఏ అధికారి డాక్టర్ సూర్యవర్మ

కలెక్టర్‌ను కలిసిన జిల్లా ఆర్టీఏ అధికారి

సిద్దిపేట, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త): సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరిని జిల్లా ఆర్టీఏ మెంబర్ మరియు జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షుడు డాక్టర్ సూర్యవర్మ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర్యవర్మ మాట్లాడుతూ తనను ఆర్టీఏ అధికారిగా నియమించిన సందర్భంగా బిసి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను, జిల్లా కలెక్టర్ మనుచౌదరిలను మర్యాదపూర్వకంగా కలిసినట్లు పేర్కొన్నారు. కాగా రోడ్డు భద్రత గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారికి తగిన విధంగా ఉపయోగపడాల్సిందిగా సూచించినట్లు తెలిపారు. యువతకు ప్రతి నెలా తప్పకుండా రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, పోలీసు వ్యవస్థకు ప్రజలకు వారధిలా ఉండాలని సూచించారు.

చెత్తను ఇంట్లోనే వేరు చేసి ఇవ్వాలి : మున్సిపల్ కమిషనర్

పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్

హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : ప్రజలు తడి, పొడి చెత్తను తమ ఇండ్లలోనే వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో బసిల్ ఫౌండేషన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో గత నెలలో తడి, పొడి చెత్త, హానికరమైన చెత్తనే వేరు చేసే విధానంలో అత్యధికంగా పట్టణంలోని 3,15వ వార్డులలో చెత్త సేకరించిన ఆటో డ్రైవర్ సదానందం, వర్కర్ ప్రభాకర్‌లను శాలువాలతో సత్కరించాచి రాగి బిందె, గ్లాసులు, స్టీల్ వాటర్ బాలిల్స్, స్టీల్ ప్లేట్లతో కూడిన కిట్‌ను బహుమతులుగా అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పట్టణ ప్రజలు వారి ఇండ్లలోనే తడి, పొడి, హానికరమైన చెత్తలను వేరు చేసి తమ సిబ్బందికి అందించాలని చెత్తను వేరు చేయకుంటే సిబ్బంది చెత్తను తీసుకోరన్నారు. చెత్తను విభజన పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నాలుగు టీంలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ బాలఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, బసిల్ ఫౌండేషన్ సూపర్‌వైజర్ నవీన్, సాయి ఉన్నారు.

కాంగ్రెస్ ఒబిసి సెల్ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్

కొమురవెల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఒబిసి సెల్ మండల అధ్యక్షునిగా గొల్లపల్లి శ్రీనివాస్‌ను పార్టీ జనగామ నియోజకవర్గ ఇంచార్జీ కొమ్మూరి ప్రతాపరెడ్డి శుక్రవారం నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులను, పూర్తి స్థాయి మండల కార్యవర్గాన్ని నియమించాలనే ఉద్దేశంతో ఈ నియామకాలను చేపట్టినట్లు చెప్పారు. నూతన ఒబిసి అధ్యక్షునిగా శ్రీనివాస్‌తో పాటు మండల కిసాన్ సెల్ అధ్యక్షులుగా ఎండి జహంగీర్, మండల సేవాధర్ అధ్యక్షులు అశోక్, ఎస్టి సెల్ అధ్యక్షులుగా రాజలింగం, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాకం ప్రభాకర్, కార్యదర్శిగా లింగం, సంయుక్త కార్యదర్శులుగా బుద్ధిరాజు, శ్రీనివాస్, బాబు, మండల ఎస్సి సెల్ ఉపాధ్యక్షునిగా చంచు శ్రీనివాస్‌లను నియమించి వారిని శాలువాలతో సత్కరించారు.

పాదయాత్రలో పాల్గొన్న హరికృష్ణ దృశ్యం

రాజ్యాంగాన్ని మార్చేందుకు బిజెపి కుట్ర

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పూజల హరికృష్ణ

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జీ పూజల హరికృష్ణ అన్నారు. శుక్రవారం రోజున ఏఐసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నియోజకవర్గంలోని నంగునూరు మండలం నర్మేట గ్రామంలో జైబాపు, జైభీమ్, జై సంవాధాన్ పేరుతో పాదయాత్రను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రం రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ పట్ల, జాతిపిత గాంధీ పట్ల అవలంభిస్తున్న తీరును విమర్శించారు. కార్యక్రమంలో నంగునూర్ మండల అధ్యక్షులు శంకర్ ,పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర పిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, ఎల్లం యాదవ్, డిసిసి మహిళా అధ్యక్షులు లక్ష్మీ, రాజబహదూర్‌రెడ్డి, ఇమ్రాన్, పవన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్‌గా సాయన్న

సాయన్నను సత్కరిస్తున్న కమిటీ సభ్యులు

హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలే ఉద్దేశంతో శుక్రవారం రోజున పట్టణంలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో దళిత, బహుజన ప్రజా సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్సవాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా లింగాల సాయన్న, కో కన్వినర్‌గా కొమ్ముల భాస్కర్, పచ్చిమట్ల రవిదర్‌గౌడ్, ఎల్లయ్య, కండె సుధాకర్, కొయ్యడ కొమురయ్య, బొజ్జ హరీష్, బత్తుల శంకర్‌బాబు, రమేష్, సింగరి, పొన్నాల వినోద్, సయ్యద్ ఇంతియాజ్, గుగులోతు శివరాజ్, అశోక్, రాంప్రసాద్, శ్రీనివాస్‌లతో పాటు గౌరవ సలహాదారులుగా జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తితో పాటు రవిందర్, లక్ష్మీనారాయణ, అనంతస్వామిలతో పాటు కోఆర్డినేటర్‌గా ముక్కెర సంపత్, సాంస్కృతిక కార్యదర్శులుగా బాలయ్య, బాబు, వెంకట్‌లను ఎన్నుకున్నారు. అనంతరం కన్వీనర్‌గా ఎన్నికైన సాయన్నను కమిటీ సభ్యులు శాలువాతో తస్కరించారు.

విద్యార్థులకు క్రమ శిక్షణ నేర్పించడం అవసరం

ఎంఈవో బండారు మనీల

హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పించడం ఎంతో అవసరం అని మండల విద్యాశాఖ అధికారి బండారు మనీల అన్నారు. శుక్రవారం రోజున పట్టణంలోని సర్ సివి రామణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గ్రాబ్యుయోషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థులు యూకెజీ పూర్తి చేయగా వారికి వారి తల్లితండ్రులతో కలసి మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులు క్రమశిక్షణ కలిగి జీవించేందుకు వారికి చిన్నతనం నుండి పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ వారికి జీవితం విలువలను తెలియజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణరెడ్డి, అధ్యాపక బృందం. విద్యార్థుల తల్లితండ్రులు ఉన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలి

-గజ్వేల్ ఎసిపి పురుషోత్తంరెడ్డి

రాయపోల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త : విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి అన్నారు. రాయపోల్ లోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఆట వస్తువుల కొరత ఉందని రాయపోల్ ఎస్ఐ రఘుపతికి ప్రిన్సిపల్ సుగంధలత తెలియజేయడంతో అమెరికాలో ఉండే తన స్నేహితురాలు ఎన్ఆర్ఐ సిహెచ్ ప్రశాంతి వెంటనే రూ. 10 వేల విలువగల ఆట వస్తువులను పంపించారు. వాటిని శుక్రవారం గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి, తొగుట సిఐ లతీఫ్ విద్యార్థినిలకు అందజేసారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం విద్యార్థినులకు ఆట వస్తువులను పంపించిన ప్రశాంతి రెడ్డిని ఏసీపీ అభినందించారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

గజ్వేల్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త): పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంలాంటిదని మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామానికి చెందిన శివలింగంగౌడ్‌కు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.28వేల చెక్కు మంజూరు కాగా అట్టి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్‌కే సాధ్యమని, నిరుపేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, సీనియర్ నాయకులు ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ లీగల్‌సెల్ నియోజకవర్గ ఇంచార్జ్ స్వామి, సుఖేందర్‌రెడ్డి, బైరం రమేష్, అరుణ్, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వచేసి ఉంచిన ఇసుక సీజ్

అక్రమంగా డంపు చేసిన ఇసుకను చూసిస్తున్న ఆకునూరు గ్రామస్థులు

చేర్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను రెవెన్యూ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. చేర్యాల పట్టణ శివారు సుందరయ్యనగర్ కాలనీలో అక్రమంగా ఇసుకను డంపు చేశారని మండలంలోని అకునూరు గ్రామ ప్రజలు రెవెనూ ్య అధికారులకు తెలపడంతో తహశీల్దారు డంపు చేసిన స్థలానికి చేరుకుని పరిశీలించి ఇసుకను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గత కొన్ని రోజులుగా రాత్రి, పగలు తేడా లేకుండా అక్రమంగా గ్రామ పెద్దవాగు నుండి ఇసుకను తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు తెలుపుతున్నారు. సంబంధిత అధికారుల కనుసన్నల్లోనే ఈ అక్రమ ఇసుక రవాణా జరుగుతుందనే ఆరోపనలు బలంగానే ఉన్నాయి. ఇప్పటికైన జిల్లా అధికారులు పట్టించుకుంటేనే ఇక్కడి అక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్ర రైతు సంఘం కమిటీలో కత్తుల భాస్కర్‌కు చోటు

చేర్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : రైతు సంఘం రాష్ట్ర కమిటిలో చేర్యాల మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కత్తుల భాస్కర్‌కు చోటు దక్కింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన ఏఐకేఎస్ 3వ మహాసభలు ఇటీవల నిర్వహించగా అందులో కత్తుల భాస్కర్‌ను రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శుక్రవారం భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. నిరంతరం రైతుల సమస్యలపై పోరాడుతానని, భవిష్యత్తులో మరింత బాధ్యతతో పని చేస్తానని ఆయన తెలిపారు.

కొమ్మూరికి ధన్యవాదాలు తెలిపిన ప్రజలు

చేర్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని కమలాయాపల్లి, అర్జునపట్ల గ్రామస్థులు శుక్రవారం చేర్యాలలోని ఆయన నివాసంలో కలిసి ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. గతంలో ఆ రెండు గ్రామాలు మద్దూరు మండలంలో కలిసి దూరంగా ఉండటంతో గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వానికి వినతులు పెట్టుకోవడంతో వారి కోరిక మేరకు ప్రభుత్వం చేర్యాల మండలంలో కలిపిన సందర్భంగా కొమ్మూరిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు కొమ్మురవి, మంజే మల్లేశం, శ్రీనివాస్, నరసయ్య, వజ్రోజు శంకరాచారి, చంద్రశేఖర్, రాజేష్, మల్లయ్య, రామచంద్రం, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న కొమ్మూరి

చేర్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం చేర్యాల పట్టణంలోని కొమ్మూరి నివాసంలో కొమురవెల్లి మండల కాంగ్రేస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షుల, మండల కార్యవర్గాన్ని ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఎన్నుకోగా వారిని ప్రతాప్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.

కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా కార్యదర్శిగా రాజయ్య

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి

నియామక పత్రాన్ని అందిస్తున్న, సూర్య వర్మ, నాగరాజు యాదవ్

నారాయణరావుపేట మండలం గోపులాపూర్ గ్రామానికి చెందిన కూరటి రాజయ్యను కాంగ్రెస్ పార్టీ బీసి సెల్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. శుక్రవారం బీసి సెల్ జిల్లా అధ్యక్షులు సూర్యవర్మ, డీసిసి ప్రదాన కార్యదర్శి మీసం నాగరాజుయాదవ్, పిసీసి కిసాన్ సెల్ కార్యదర్శి నాయిని నర్సింహా రెడ్డి రాజయ్యకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాని తెలిపారు. అలాగే పార్టీ అభివృద్ధి కోసం పని చేయాలని సూచించారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ ఈ పదవికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

సిద్దిపేట అర్బన్, నఏప్రిల్ 4, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి అనుబంధం) సిద్దిపేట జిల్లా కమిటీని ఎన్నుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులుగా కిష్టపురం లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అందె అశోక్, అధ్యక్ష, కార్యదర్శులుగా బెక్కంటి సంపత్, శివలింగ కృష్ణ, ఉపాధ్యక్షులుగా గంగాధర తిరుపతి, బోయిని రాములు, సహాయ కార్యదర్శులుగా మల్కని పార్థ, గజ్జల సురేందర్, కనకయ్య, కోశాధికారిగా మంద శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా మీనుగు బాలరాజు, 11 మందితో కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన నాయకత్వం మాట్లాడుతూ జిల్లాలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆహర్నిశలు పని చేస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. తమ ఎన్నికల కృషి చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్‌కుమార్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆయిల్‌ఫామ్ పంట సాగుతో అధిక లాభాలు

ఎడిఏ బాబునాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి

ఆయిల్‌ఫామ్ తోటలో కోతను ప్రారంభిస్తున్న ఏడిఏ, ఆత్మ కమిటీ చైర్మన్

**గజ్వేల్, ఏప

సిర్గాపూర్ తైబజార్ వేలంలో పాల్గొన్న ప్రజలు

తైబజార్ వేలం పంచాయతీకి రూ. 1.57 లక్షలు ఆదాయం

సిర్గాపూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండల కేంద్రంలో శుక్రవారం తైబజార్‌ను వేలంవేయగా పంచాయతీకి రూ. 1.57 లక్షల ఆదాయం సమకూరిందని ప్రత్యేక అధికారి మల్సూర్‌నాయక్ తెలిపారు. శుక్రవారం పంచాయతీలో తైబజార్‌ను వేలం వేయగా గ్రామానికి చెందిన ఖాజాసాబ్ రూ. 1.57 లక్షల వేలంను దక్కించుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిటి బ్రహ్మయ్య, కార్యదర్శి నవీన్‌రెడ్డి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ్‌రెడ్డిని సన్మానించిన బిఆర్ఎస్ నేతలు

ఆదర్శ్‌రెడ్డిని సన్మానిస్తున్న బిఆర్ఎస్ నేతలు

రామచంద్రాపురం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ నేత వెన్నవరం ఆదర్శ్‌రెడ్డిని నియోజకవర్గ ఇంచార్జిగా నియమితులైన సందర్భంగా నాయకులు శుక్రవారం ఆదర్శ్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువా, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ అనుబంధ అధ్యక్షుడు, మహిళా సంఘాల నాయకులు, కాలనీల అధ్యక్షులు, డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో వేరు వేరుగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపరు.

రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలు ముందుకు రావాలి

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి

న్యాల్‌కల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం న్యాల్‌కల్‌లో జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై హోంశాఖ మంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖలు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ ఎం.సిద్దిలింగయ్య స్వామి, జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు శామ్యూల్,నాయకులు శాంత్‌కుమార్‌పాటిల్, ముంగి శ్రీనివాస్ రెడ్డి, గురుపుత్ర, అడివప్ప, గుణవర్‌పాటిల్, బస్వరాజ్ పాటిల్ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును పరిశీలించిన డిపిఓ

కందిలో డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న డిపిఓ సాయిబాబా

కంది, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని డంపింగ్‌యార్డును జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో డిఎల్‌పి అనిత, ఎంపిఓ మహేందర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి విద్యధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్‌రెడ్డి

పాపన్నపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని కోడపాక గ్రామంలో శుక్రవారం పోచమ్మ తల్లి ఆలయ వార్సికోత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. వార్షికోత్సవ ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి హాజరు కాగా ఆలయ కమిటి బాధ్యులు సాదరంగా స్వాగతం పలుకగా ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు మాజీ ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటిరెడ్డి, మాజీసర్పంచ్‌లు సంగప్ప గురుమూర్తిగౌడ్, లింగరెడ్డి, కిష్టయ్య, రాజయ్య, నవీన్‌గౌడ్, మల్లేశం, మాజీ ఎంపిటిసి సభ్యులు రాములు చారి నాయకులు కాశీనాథ్‌రావు, శంకర్, దత్తు, వెంకటేశం, భూషణం పాల్గొన్నారు.

జగదీశ్వర్‌ను సన్మానించిన లింగ బలిజ బాధ్యులు

సదాశివపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: పంచాయతీరాజ్ ఈఈ పదవి నుంచి ఎస్ఈగా పదోన్నతి పొందిన టి.జగదీశ్వర్‌ను శుక్రవారం వీరశైవ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పి సంగమేశ్వర్, జిహెచ్ఎంసి అధ్యక్షుడు శివశరణ్, గౌరవ అధ్యక్షుడు పృథ్వీరాజ్, ప్రధానకార్యదర్శి మల్లికార్జున్‌పాటిల్, కోశాధికారి గోపురాజు ఉప కోశాధికారి శివ ఉపాధ్యక్షులు సంగిశెట్టి, కార్యదర్శులు శివకుమార్, గౌలిశ్వర్, మల్లికార్జున్‌శెట్టి, జగదీశ్వర్, రవీందర్, శ్రీనివాస్, మల్లన్న, జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన జగదీశ్వర్‌ను సన్మానిస్తున్న లింగాయత్ బలిజ సంఘం బాధ్యులు

హత్య కేసును ఛేదించిన పోలీసులు

-ప్రియుడి చేతిలోనే ప్రియురాలి హతం
-వివరాలు తెలిపిన డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి

పస్తాపూర్ మహిళ హత్య కేసు వివరాలను వివరిస్తున్న డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి

జహీరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మార్చి 30న హత్యకు గురైన మ్యాతరి లక్ష్మి కేసును పోలీసులు చేధించారు. లక్ష్మితో అక్రమ సంబంధం పెట్టుకుని సహజీవనం సాగిస్తున్న వ్యక్తే హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. శుక్రవారం పట్టణంలోని పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హత్యకు సంబంధించిన వివరాలను డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి వివరించారు. ఝరాసంగం మండలం చిలమామిడి గ్రామానికి చెందిన మ్యాతరి లక్ష్మి భర్త చనిపోవడంతో పస్తాపూర్‌లో నివాసం ఉంటూ కూలీ పనులు చేసుకుంటుండగా కోహీర్ మండలం గొటిగార్‌పల్లి గ్రామానికి చెందిన సత్యారం రమేష్‌తో పరిచయం ఏర్పడి అది కాస్తా వివాహేతర సంబంధానికి దారి తీసి సహజీవనం సాగిస్తున్నారన్నారు. రమేష్ ప్రవర్తన నచ్చక లక్ష్మి రమేష్‌ను దూరం పెట్టడంతో రమేష్ లక్ష్మిపై ద్వేశం పెంచుకుని అనుమానం పడుతూ 2023 మార్చి 29న ఆర్టీవో చెక్ పోస్టు వద్ద లక్ష్మిని కల్లు తాగించి హత్య చేసేందుకు యత్నించగా అక్కడ ఉనన మ్యాతరి మరియమ్మ అడ్డుకోవడంతో 2024 మార్చి 30న ఉదయం లక్ష్మి ఇంట్లోకి వెళ్లి లక్ష్మిని హతమార్చాడన్నారు. ఈనెల 4న ఉదయం 9 గంటల ప్రాంతంలో పట్టణం నుంచి పారిపోయేందుకు రమేష్ ఆర్టీసి బస్టాండ్ వద్దకు రాగానే రమేష్ కొరకు వాకాబు చేస్తున్న పోలీసులు రమేష్‌ను అదుపులోకి తీసుకుని పోలీసు ఠాణాకు తరలించి రిమాండ్‌కు పంపామన్నారు.

హత్య కేసును చేధించిన సిఐ శివ లింగం, ఎస్ఐ ఎం కాశీనాథ్, ట్రైనీ ఎస్ఐ సుజాత, హెడ్‌కాని స్టేబుల్ నరసింహలు, కానిస్టేబుల్ ఓం దేవ్‌లను డిఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు.

మాట్లాడుతున్న సిఐటియు డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్

సమ్మెను జయప్రదం చేయండి

నారాయణఖేడ్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: ఈ నెల 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 20న సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ ఏరియా కార్యదర్శి రమేష్ అన్నారు. గురువారం ఆశా వర్కర్‌లతో నారాయణఖేడ్‌లో సమ్మె గురించి తెలిపారు. కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో వచ్చి సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలవస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు జనాబాయి, జ్యోతి, సాయమ్మ, కల్పన, విజయలక్ష్మీ తదితరులు ఉన్నారు.

ఛత్రపతి శివాజీకి ఘన నివాళులు

శివాజీవిగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న శ్రీధర్‌గుప్తా తదితరులు

నర్సాపూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : చత్రపతి శివాజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ పైడి శ్రీధర్ గుప్తా అన్నారు. ఛత్రపతి శివాజీ వర్ధంతిని పురస్కరించుకొని శ్రీపాద ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నర్సాపూర్‌లోని శివాజీ విగ్రహానికి శ్రీధర్‌గుప్తా పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సంఘసాని సురేష్. నర్సింగ్ రావు వెంకటేష్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, ప్రేమ్ కుమార్, వీరప్పగురూజీ, శ్రీనివాస్ గుప్తా తదితరులు ఉన్నారు.

డివిజన్‌లో తహసీల్దార్‌ల బదిలీ

జహీరాబాద్ తహసీల్దార్‌గా దశరథ్

జహీరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

జహీరాబాద్ తహసీల్దార్‌గా పి దశరత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించిన ఎస్ రవీందర్ బదిలీ కావడంతో దశరత్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.

డివిజన్‌లో...

జహీరాబాద్ డివిజన్‌లో పలువురు తహసీల్దార్‌లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఉత్తర్వులు జారీ చేశారు. జహీరాబాద్ తహసీల్దార్‌గా దశరథ్ బాధ్యతలు స్వీకరించగా ఇంత వరకు తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఎస్ రవీందర్ కలెక్టర్ కార్యాలయంలోని సి సెక్షన్ సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. మొగుడంపల్లి తహసీల్దార్‌గా యు శ్రీనివాస్ నియమితులు కాగా ఇంతవరకు విధులు నిర్వహించిన హసీనా బేగం నారాయణఖేడ్ తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు.రాయికోడ్ తహసీల్దార్‌గా డిప్యూటీ తహసీల్దార్ కే విజయ్‌కుమార్‌కు పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు అప్పగించారు.

నేడు అడిషనల్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం

-కోర్టును ప్రారంభించనున్న హైకోర్టు జడ్జి

జహీరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: జహీరాబాద్ పట్టణంలో నూతనంగా మంజూరైన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జికోర్టును శనివారం హైకోర్టు న్యాయమూర్తులు పి శ్రీసుధా, అనిల్ జూలకంటిలు ప్రారంభించనున్నట్లు బార్ అసోసియేసన్ అధ్యక్షులు గోపాల్ ఇప్పపల్లి తెలిపారు. ఉదయం 10.30 గంటలకు న్యాయమూర్తులు కోర్టును ప్రారంభిస్తారన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ప్రిన్సిపల్ సెషన జడ్జి జి భవాని చంద్ర, జమీరాబాద్ సీనియర్, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు పాల్గొంటారన్నారు.

వార్షికోత్సవ ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

పోచమ్మతల్లి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

పాపన్నపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని కోడపాక గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయ తృతీయ వార్షికోత్సవ ఉత్సవాలకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను సాదరంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, నాయకులు సతీష్‌కుమార్, మహేష్, మోహన్ ఉన్నారు.

పాఠశాలల్లో నమోదు పెంచే బాధ్యత ప్రధానోపాధ్యాయులదే

-జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు

సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: 2025-26 విద్యాసంవత్సరంలో పాఠశాలలో విద్యార్థులను చేర్పించే బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులపై ఉందని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. పిఎస్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన వారితో శుక్రవారం సంగారెడ్డిలోని సైన్స్ కేంద్రంలో ఏర్పాటు చేసిన 2 రోజుల శిక్షణా కార్యక్రమానికి డీఈఓ ముఖ్య అతిథిగా హాజరై ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రాథమిక పాఠశాలల్లో నమోదు శాతం పెరిగితేనే పై తరగతుల్లో కూడా అధిక సంఖ్య ఉంటుందని గుర్తు చేశారు. ప్రధానోపాధ్యాయులు సాంకేతిక అంశాలలో ప్రవీణ్యం పొంది సాంకేతిక విద్యను అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ అనురాధ, జిల్లా రిజోర్స్ పర్సర్ అనుముల రాంచందర్, జే బసయ్య, సి జనార్దన్ జిల్లా అకాడమిక్ అధికారి బాలయ్య, జిల్లా సైన్స్ అధికారి సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

యాంటీ నార్కోటిక్స్ డిఎస్పి పుష్పన్ కుమార్

నర్సాపూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యాంటి నార్కోటిక్స్ డిఎస్పి పుష్పన్‌కుమార్ సూచించారు. నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం సౌజన్యంతో తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ దామోదర్ అధ్యక్షత వహించగా డీఎస్పీ పుష్పన్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ డ్రగ్స్ ముఠా మాయలో పడి మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారన్నారు. అంతేగాక డబ్బు ఆశ చూపి మాదకద్రవ్యాల అమ్మకాలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు విద్యార్థులు అపరిచిత వ్యక్తులను నమ్మకుండా మాదకద్రవ్యాల వైపు ఆకర్షితులు కాకుండా మీ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. అనేకమంది యువకులు డ్రగ్స్ మహమ్మారి బారినపడి బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. దీంతో యువత అసాంఘిక కార్యక్రమాలు హత్యలు లైంగిక అత్యాచారాలు వంటి నీచమైన పనులకు ఓడి కడుతున్నారని తెలిపారు. ఈ మేరకు యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి అన్నారు.ఈ మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నార్కోటిక్ సిఐ రామునాయక్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దామోదర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ సమీరా, అధ్యాపక బృందం రమేష్, మహేందర్ రెడ్డి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్పి పుష్పన్‌కుమార్

ఘనంగా మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్ అర్బన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:

శుక్రవారం మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డా. హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఉదయకుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉదయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని, వారి కష్టాన్ని, త్యాగాలని మరచిపోవద్దని, బాధ్యతను మరువ వద్దని తెలిపారు. నేటి సమాజంలో డ్రగ్స్ పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. డ్రగ్స్‌కి అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే సైబర్ క్రైమ్ విషయంలోనూ అవగాహన ఉండాలని సూచించారు. ఇప్పటికే మెదక్ జిల్లాలో కోట్లరూపాయలు పోగొట్టుకున్నట్లు చెప్పారు. ఏదైనా మీ ఫోన్‌కి ఓటీపీ వచ్చిందని చెప్పి అడిగి మన బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసే ప్రమాదం ఉంటుందని, ఈ విషయంలో మీ ఇంట్లో పెద్దలకు తెలిపి చైతన్య పరచాలని అనారు. అలాగే ప్రమాదాలలో ఎక్కువ మరణాలు బైక్‌ల వల్ల జరుగుతున్నట్లు తెలిపి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే ట్రాఫిక్ సిగ్నల్ కూడా తప్పకుండా అనుసరించాలని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాష్ట్రంలో ఒక ప్రత్యేకతను కలిగి ఉందని, దానిని మరింత ముందుకు తెసుకు వెళ్లడానికి, మెరుగైన న్యాక్ గ్రేడ్ కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కళాశాల వార్షిక నివేదికను చదివి వినిపించారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఇంగ్లీష్, తెలుగు,కామర్స్, పొలిటికల్ సైన్స్ మొదలైన పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కళాశాల వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడలు, సాహిత్య పోటీల విజేతలకు జిల్లా ఎస్పీ ఉదయకుమార్‌రెడ్డి బహుమతులు అందజేసారు. అనంతరం విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. ప్రవీణ్ కుమార్, డా. నాగేందర్ రావు, డా. శ్రీలత, డా. తిరుమల రెడ్డి, డా. శరత్ రెడ్డి, డా. వామన మూర్తి, డా. సి. చంద్ర శేఖర్, సుధారాణి, డా. అరుంధతి, హరిత, నిదర్శిని, విద్యార్థులు పాల్గొన్నారు.

11న దివ్యాంగులకు బస్‌పాస్ మేళా

న్యాల్‌కల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: ఈ నెల 11వ తేదీన న్యాల్‌కల్‌లోని ఇందిరా క్రాంతి పథకం కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాల్లోని దివ్యాంగులకు బస్‌పాస్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐకెపి ఎపిఎం ధనరాజ్‌గిరి, నారాయణఖేడ్ డిపో కండక్టర్ ఎస్‌బి రాజు సంయుక్తప్రకటనలో పేర్కొన్నారు. దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, ఫోటోలతో బస్‌పాస్‌లకు ధరఖాస్తులు చేసుకోవాలని, పూర్తి వివరాలకు 9100044585/6302582068లను సంప్రదించాలని ధనరాజ గిరి వివరించారు.

ఉపాధి కూలీలకు అంబలి పంపిణీ

మనూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని శెల్గిరలో ఉపాధి హామి పనులను నిర్వహిస్తున్న కూలీలకు జిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబలిని పంపిణి చేశారు. జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ ఆదేశాల మేరకు కూలీలకు అంబలిని పంపిణి చేసినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు బి తుకారం, శ్రీనివాస్, అభిషవర్, శంకర్‌గౌడ్, ఇస్మాయిల్, సల్మాన్, నారాగౌడ్, రమేష్, అంబుగోండ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

శివంపేట జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా వార్షికోత్సవం

చౌటకూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని శివంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల వార్షికోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపిడిఓ, మాజీసర్పంచ్, మాజీ ఎంపిటిసి సభ్యులు, ప్రధానోపాధ్యాయులు వేదశ్రీ, ఉపాధ్యాయులు మల్లేశం, అబ్దుల్ ఖధీర్, మాణిక్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ

సిర్గాపూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండల కేంద్రంలో శుక్రవారం తహసీల్దార్ ఉమాశంకర్ సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగం స్వప్న శంకరయ్యస్వామి, మాజీ ఎంపిటిసి పీరప్ప,డీలర్ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

గొంబిగామలో...

నాగల్‌గిద్ద, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని గొందిగామలో శుక్రవారం ఇన్‌చార్జి తహసీల్దార్ శివకృష్ణ సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాణిక్‌రావు పాటిల్, డీలర్ సంఘం అధ్యక్షులు గడ్డే సంగిశెట్టి, నాయకులు శాంతయ్యస్వామి, సంజుపాటిల్, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రాజారాం తండాలో...

కంగ్టి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని రాజారాం తండాలో గురువారం మాజీ సర్పంచ్ పల్లవి పర్శురాం సన్నబియ్యం పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామిని అమలు చేస్తు వస్తోందని, రాష్ట్ర ప్రజలు సంక్షేమంగా ఉంటున్నారన్నారు. కార్యక్రమంలో రేషల్ డీలర్ జాదవ్ రవీందర్, మాజీ సర్పంచ్ ఖీరు నాయక్, మాజీ ఉప సర్పంచ్ ముంగీలాల్, లక్ష్మన్, మణిరం,బాబుషింగ్, ధుమ, జాదవ్ బాబుషింగ్, మతురా కిషన్, అశోక్, రాజా రామ్ కిషన్, జాదవ్‌గోపాల్, నాందేవ్, రామ్‌కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి పుల్కల్ మండలంలో...

పుల్‌కల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: ఉమ్మడి పుల్‌కల్ మండలంలో శుక్రవారం సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చౌటకూరుతో పాటు గంగోజిపేట, గొంగ్లూర్, ఇసోజిపేట తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్, గొంగ్లూర్‌లో డిసిసిబి మాజీ డైరెక్టర్ రాంసాని రామచంద్రారెడ్డి, ఇసోజిపేటలో పార్టీ మండల అధ్యక్షుడు మల్లన్న గారి దుర్గారెడ్డి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ కృష్ణ, మాజీ సర్పంచ్ గౌండ్ల బాలాగౌడ్, నాయకులు గోవర్ధన్, ఇమ్మయ్య, వర్కల రమేష్, రామాగౌడ్ కైసర్, అంజయ్య, డీలర్లు ప్రసాద్,పల్లె కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

14వ తేదీలోగా ఆర్‌వైవికి ధరఖాస్తు చేసుకోండి : ఎంపిడివో

మనూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: రాజీవ్ యువ వికాసానికి అర్హులైన యువత ఈనెల 14వ తేదీలోగా దరఖాస్తుచేసుకోవాలని ఎంపిడిఓ హైమద్ హుస్సేన్ పేర్కొన్నారు. వ్యవసాయ, ఇతర పథకాలకు ధరఖాస్తు చేసుకునేందుకు 21 సంవత్సరాలు నిండి 55 ఏండ్లలోపు వయసు ఉన్నవారై ఉండాలన్నారు. వ్యవసాయ అనుబంధరంగాలకు 21 నుంచి 60 సంవత్సరాల వారు ధరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే రుణాలు అందచేయడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకుని ధరఖాస్తు పత్రాలను మండల పరిషత్ కార్యాలయంలో అంద చేయాలని ఎంపిడిఓ హైమద్ హుస్సేన్ సూచించారు.

రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ తహసీల్దార్

మనూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని దోసపల్లిలో రేషన్ దుకాణాన్ని శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ మగ్ని తనిఖీ చేశారు. గ్రామంలో సన్నబియ్యం అందుతున్న వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యంను అందుకోవాలని కార్డు దారులకు సూచించారు. కార్యక్రమంలో డీలర్ అశోక్, రాజు తదితరులు ఉన్నారు.

సిబ్బంది ఎంపికపై నేడు సమావేశం

-మంజీరా సొసైటీ ఇన్‌ఛార్జి జితేందర్‌రెడ్డి

కొల్చారం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణకు కావలసిన సిబ్బంది ఎంపికపై సొసైటీ వద్ద ఈ నెల 5వ తేదీన (నేడు) ఉదయం 9 గంటలకు సమావేశం ఉంటుందని సంగాయిపేట మంజీరా వ్యవసాయ ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్ ఇన్‌ఛార